RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 188 | ఆగస్టు 08 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 188 | August 08 Saturday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

## హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు చెక్



## గాజుల రామారంలో భారీ బస్ టెర్మినల్

**హైదరాబాద్ జనసంఘర్షణ**

భాగ్యనగరంలో నిరంతరం పెరుగుతున్న వాహన రద్దీకి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా నగర శివార్లలోని గాజులరామారంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక అత్యాధునిక బస్ టెర్మినల్‌ను నిర్మించబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తయినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంట్‌లో వెల్లడించారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక రూపంలో సమాధానం ఇచ్చారు. గతంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో బస్ డిపోను ఏర్పాటు చేసేందుకు గాను టీజీఎస్‌ఆర్టీసీ హెచ్‌ఎంటీ సంస్థకు చెందిన స్థలాన్ని 99 ఏళ్ల సుదీర్ఘ లీజుకు కోరింది. అయితే ఆ ప్రతిపాదనకు హెచ్‌ఎంటీ నిరాకరిస్తూ, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజు ఇస్తామని, ఐదేళ్లకోసారి ఆ నిబంధనలను పునఃసమీక్షిస్తామని

➢ మిగతా 2వ పేజిలో..

## 15 రాష్ట్రాల్లో సైబర్ ముఠాల గుట్టురట్టు


### 49 మంది నిందితుల అరెస్ట్

**ప్రజావారధి జనసంఘర్షణ**

దేశవ్యాప్తంగా విస్తరించిన సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ సీపీ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించారు. తెలంగాణతో సహా మొత్తం 15 రాష్ట్రాల్లో విస్తృతంగా కార్యకలాపాలు సాగిస్తున్న సైబర్ ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించి, 49 మంది నిందితులను అరెస్టు చేశారు. బాధితుల నుంచి రికవరీ చేసిన రూ. 98.89 లక్షల నగదును తిరిగి వారి ఖాతాల్లోకి రిఫండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒక్క జులై నెలలోనే 70 సైబర్ నేరాలకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా, వాటిలో అత్యధికంగా ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలే ఉన్నాయని, ఈ కేసుల్లోనే 29 మందిని అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. నిందితుల నుంచి 25 డెబిట్ కార్డులు, 23 మొబైల్ ఫోన్లు, 3 ల్యాప్‌టాప్‌లతో పాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు నగరంలోని జోనల్ సైబర్ సెల్స్ ద్వారా ఇప్పటివరకు 298 కేసులు నమోదు కాగా, ఆరుగురిని అరెస్టు చేశారు. సైబర్ నేరాలకు వేదికగా మారుతున్న 128 నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లు, 36 బోగస్ అడ్వర్టైజ్‌మెంట్లను పోలీసులు బ్లాక్ చేయించారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్టు పేరుతో

## ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చ




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని భావిస్తున్న వివాదాస్పద విదేశీ విరాళాల నియంత్రణ సవరణ (ఖీజ=ూ) బిల్లుపై చర్చ జరిగే అవకాశాలు ఉండటంతో కాంగ్రెస్ పార్టీ తమ ఉభయ సభల ఎంపీలకు విప్ జారీ చేసింది. ఆగస్టు 10, 11 మరియు 12 తేదీల్లో లోక్‌సభ మరియు రాజ్యసభల్లో ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, సభ ప్రారంభ సమయం ఉదయం 11 గంటల నుండి సభ వాయిదా పడేంత వరకు ఎంపీలందరూ అందుబాటులో ఉండి పార్టీ వైఖరికి పూర్తి మద్దతుగా నిలవాలని ఆదేశించారు. పార్లమెంటులో కీలకమైన బిల్లులు చర్చకు రానున్నందున ఈ ఆదేశాలను అత్యంత ప్రాధాన్యత

➢ మిగతా 2వ పేజిలో..

## నాగార్జునసాగర్‌లో మహా వరుణ యాగం




**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణవ్యాప్తంగా వానలు సమృద్ధిగా కురిసి, నదులు మరియు ప్రాజెక్టులు జలకళతో నిండాలనే ఆకాంక్షతో రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక ఆధ్యాత్మిక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రసిద్ధ నాగార్జునసాగర్ విజయ విహార్ ఆవరణలో మహా వరుణ యాగాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఎల్ నినో వంటి ప్రతికూల వాతావరణ ప్రభావాలు తొలగిపోయి కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టులకు భారీగా వరద నీరు చేరాలని, తద్వారా రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి

➢ మిగతా 2వ పేజిలో..

## చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యం

### అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీువీజులు), చేతివృత్తుల కళాకారులు, రైతులు మరియు మత్స్యకారులకు అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార అవకాశాలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జైపూర్‌లో నిర్వహించిన 'బ్రిక్స్' (దీ=×జూ) వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ వివరాలను వెల్లడించారు. స్వదేశీ ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లలో అధిక ప్రాధాన్యం కల్పించేందుకు వీలుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలలో అవసరమైన సవరణలు చేసినట్లు ఆయన తెలిపారు.

నూతన నిబంధనల ప్రకారం, ఈ-కామర్స్ వేదికల ద్వారా చేనేత, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు మరియు ఆహార ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే ప్రక్రియను మరింత సరళతరం చేశారు. భారత్‌లోని గ్రామీణ కళాకారులు, రైతులకు ప్రపంచస్థాయి వినియోగదారులను అందుబాటులోకి తేవడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలను వినియోగించి సభ్య దేశాల్లో కొత్త ఉద్యోగావకాశాలు, పెట్టుబడులు పెంచడంపై బ్రిక్స్ వేదికగా విస్తృతంగా చర్చించారు. సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని డిజిటలైజ్ చేయడం, పేపర్‌లెస్ విధానాన్ని ప్రోత్సహించడం మరియు చిన్న తరహా


➢ మిగతా 2వ పేజిలో..

## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వంపై ఆంక్షలు

**వాషింగ్టన్ ప్రజావారధి**

టంప్ కీలక ఉత్తర్వులు అమెరికాలో జన్మహక్కు పౌరసత్వ నిబంధనలను కఠినతరం చేసేందుకు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఆయన జారీ చేసిన నిర్ణయానికి సుప్రీంకోర్టు ('ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసు) నుంచి చట్టపరమైన విఘాతం కలిగిన కొద్ది వారాల్లోనే, ఈ నిబంధనలకు పరిమితులు విధిస్తూ గురువారం రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై ఆయన సంతకం చేశారు. ఇవి గతంలో జారీ చేసిన విస్తృత స్థాయి ఆదేశాల కంటే తక్కువ పరిధి కలిగి ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించే పిల్లలకు పౌరసత్వం దక్కకుండా ఆంక్షలు విధించారు. తల్లిదండ్రులు ఇద్దరూ అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు.

➢ మిగతా 2వ పేజిలో..



# హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు చెక్

**మొదటిపేజీ తరువాయి..** స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఏడాదికి 6 కోట్ల రూపాయల లైసెన్స్ ఫీజు చెల్లించాలని విధించిన కఠిన షరతు వల్ల ఆర్టీసీ ఆ ప్రతిపాదనను పక్కనబెట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజులరామారం సమీపంలో ఉన్న 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి బదిలీ చేసింది. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మార్గంలో రోజూ 28 జిల్లాల బస్సులు, 47 సిటీ బస్సులు కలిపి మొత్తం 404 ట్రిప్పులు నడుస్తున్నాయి. నూతన బస్ డిపో అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో ప్రజారవాణా వ్యవస్థ గణనీయంగా మెరుగుపడనుంది. ఈ ప్రాజెక్టును అన్ని వసతులతో కూడిన మల్టీ మోడల్ రవాణా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో అంతర్రాష్ట్ర ప్రయాణికుల కోసం 'ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్'తో పాటు నగరంలో తిరిగే సిటీ బస్సుల కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ బస్సుల రీచార్జింగ్ కోసం ప్రత్యేకంగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా ఇక్కడ నెలకొల్పనున్నారు. ఈ కొత్త టెర్మినల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి వచ్చే సుదూర ప్రాంత బస్సులు నగరంలోకి రాకుండా శివార్ల నుంచే తమ సేవలను అందిస్తాయి. దీనివల్ల నిత్యం రద్దీగా ఉండే మహాత్మా గాంధీ బస్ స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ లపై ప్రయాణికుల భారం తగ్గడమే కాకుండా, నగరం నడిబొడ్డున ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వంపై ఆంక్షలు

**మొదటిపేజీ తరువాయి..** దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, పౌరసత్వం పొందే ఏకైక లక్ష్యంతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని రకాల సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా నేరుగా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ మినహాయింపులు వర్తిస్తాయని పేర్కొన్నారు. రెండో ఉత్తర్వు ముఖ్యంగా 'బర్త్ టూరిజం'ను అరికట్టడమే లక్ష్యంగా జారీ చేయబడింది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం కల్పించే దురుద్దేశంతోనే ఆ దేశానికి వచ్చేవారిని నిరోధించాలని స్పష్టం చేశారు. ఇటువంటి వారికి వీసాలు తిరస్కరించడం, అధికారిక అనుమతులను రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు విదేశాంగ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అమెరికా భూభాగంలో జన్మించిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును ట్రంప్ విమర్శిస్తూ, జన్మహక్కు పౌరసత్వం ఒక ఎగతాళిగా మారిందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే తమ ప్రభుత్వం 'కొన్ని చట్టపరమైన సర్దుబాట్లు' చేస్తోందని సమర్థించుకున్నారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారి పిల్లలకు మాత్రమే ఈ మినహాయింపు ఉండేది. ఇప్పుడు ట్రంప్ తెచ్చిన కొత్త సవరణలు సుప్రీంకోర్టు తీర్పును అధిగమించే సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా త్వరలోనే న్యాయస్థానాల్లో సవాలుకు గురయ్యే అవకాశముందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

**మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలతో 'ఫంగీ లెదర్'**

**పర్యావరణహిత ప్రత్యామ్నాయ తోలు తయారీ**

**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు.. ప్రత్యేక ప్రదర్శన**

**న్యూఢిల్లీ :** బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్తృతంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది. శిలీంధ్రాల (ఫంగస్)లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్–హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిషరాజ్ మహాపాత్ర, వివేక్ సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక్ లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు. ఫంగీ లెదర్ తయారీ తర్వాత మిగిలిపోయే సేంద్రియ పదార్థాలను కూడా పూర్తిగా

# నాగార్జునసాగర్‌లో మహా వరుణ యాగం

**మొదటిపేజీ తరువాయి..** శ్రీకారం చుట్టింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో జరగనున్న ఈ క్రతువులో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులు సహా మొత్తం 108 మంది రుత్వికులు పాల్గొంటారు. వీరు ప్రత్యేకంగా సిద్ధం చేసిన 11 హోమగుండాలలో శాస్త్రోక్తంగా హోమాది క్రతువులను జరిపిస్తారు. ఆగస్టు 10న సాయంత్రం వేళ అత్యంత పవిత్రంగా జరిగే యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని ప్రత్యేక పూజలు సమర్పిస్తారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును, సస్యశ్యామలతను కాంక్షిస్తూ చేపడుతున్న ఈ మహా యాగం విజయవంతం అయ్యేలా అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థాన పాలక మండలి చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రెడ్డి వెల్లడించారు.

# చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి..** పరిశ్రమలకు త్వరితగతిన ఆర్థిక సాయం అందించేందుకు ఉమ్మడి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో బ్రిక్స్ కూటమికి సంబంధించి ఉమ్మడి కరెన్సీ (జశీఎఎశీఅ జబతీతీవఅషఎ) ప్రవేశపెట్టే ప్రతిపాదనకు భారత్ మద్దతు ఇవ్వడం లేదని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని (ఆగస్టు 7) పురస్కరించుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు ఖాదీ, కుటీర పరిశ్రమలు మరియు తోలు రంగానికి చెందిన చేతివృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా నవీన్ పెత్తెం

**హైదరాబాద్** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో పలు కీలక నియామకాలు జరిగాయి. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి నూతన చైర్మన్‌గా నవీన్ పెత్తెంను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించింది. అలాగే మీడియా, పబ్లిసిటీ విభాగం చైర్మన్‌గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్‌గా పనిచేసిన నవీన్ పెత్తెం, ప్రస్తుతం రాష్ట్ర రవాణా అథారిటీలో సభ్యుడిగా కూడా ఉన్నారు. ఆయనతో పాటు సోషల్ మీడియా విభాగానికి కన్వీనర్లుగా కె.ఉజ్వల్ రెడ్డి, పి.వంశీకృష్ణలను నియమించారు. అంబాల శివకుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, వీరాపురం రామ్ లక్ష్మణ్, గీత అయినాల, ఎండీ అబిద్ అలీ, సుశీల్ కుమార్‌లను కోఆర్డినేటర్లుగా ఎంపిక చేశారు. అయితే, సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్ పదవిని స్వీకరించేందుకు గీత అయినాల నిరాకరించారు. ప్రస్తుతం టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కన్వీనర్‌గా ఉన్న ఆమె, ఈ నియామకం పట్ల ధన్యవాదాలు తెలుపుతూనే, ఈ పదవిని తాను స్వీకరించడం లేదని 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. తన పేరును జాబితా నుంచి తొలగించాలని నవీన్ పెత్తెంను కోరారు. ఆమె నిరాకరణకు గల కారణాలు వెంటనే తెలియరాలేదు. మరోవైపు, నవీన్ పెత్తెం నియామకంపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. కొత్త బాధ్యతలపై ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వాణిని తెలంగాణ అంతటా బలంగా వినిపిస్తానని ఆయన పేర్కొన్నారు.

# నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి

**మోహన్ భాగవత్?కు కేసీ వేణుగోపాల్ సవాల్?**

**న్యూఢిల్లీ** : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్‌భాగవత్ ఇటీవల జెన్–జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ఎస్ నియంత్రిస్తోంది. వారికి జెన్? జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్?కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్? గన్స్?, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి. కానీ దీనిపై ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇవన్నీ కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమేనని అన్నారు.

# ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చ

**మొదటిపేజీ తరువాయి..** కలిగినదిగా భావించాలని పేర్కొన్నారు. అదేవిధంగా లోక్‌సభ సభ్యులకు కూడా పార్టీ విప్ పంపడంతో పాటు 'ఇండియా' కూటమిలోని మిత్రపక్షాలకు ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఆయా పార్టీల ఎంపీలను కూడా సభకు హాజరయ్యేలా చూడాలని కోరింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వివాదాస్పద ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన (ణవశ్రీఱఎఱ్‌ఱశీఅ) బిల్లును కూడా ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతోంది. అందువల్లే కాంగ్రెస్ ఈ కీలకమైన నిర్ణయం తీసుకుంది. అయితే పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి విడుదల చేసిన రాబోయే వారానికి సంబంధించిన తాత్కాలిక సభా కార్యకలాపాల జాబితాలో ఈ రెండు బిల్లుల ప్రస్తావన ప్రత్యక్షంగా లేకపోవడం గమనార్హం. అయినప్పటికీ ప్రభుత్వం ముందస్తు సమాచారం లేకుండా బిల్లులను సభ ముందుకు తెచ్చే అవకాశం ఉందన్న అంచనాతో కాంగ్రెస్ తన ఎంపీలను అప్రమత్తం చేసింది.

# 15 రాష్ట్రాల్లో సైబర్ ముఠాల గుట్టురట్టు

**మొదటిపేజీ తరువాయి..** బెదిరించే కాల్స్ అన్నీ నకిలీవేనని, ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ వాటిని నమ్మవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడితే వెంటనే '1930' హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో 100కు పైగా చేనేత స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి, పురాతన వారసత్వానికి చేనేత రంగం ప్రతిరూపమని కొనియాడారు. మన రాష్ట్రానికి చెందిన గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే, ప్రతిష్టాత్మక కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను ప్రభుత్వం ఘనంగా సత్కరిస్తుందని తెలిపారు.

చేనేత కార్మికుల వివరాల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు. ఎన్ఐఎఫ్టీ (చీ×ఖీ) వంటి సంస్థల భాగస్వామ్యంతో యువతకు ఆధునిక చేనేత డిజైన్లు, నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నేతన్నల ఆర్థిక భద్రత కోసం 'నేతన్న భరోసా' పథకం కింద ఏడాదికి రూ. 18,000 ఆర్థిక సాయం, అలాగే 'నేతన్నకు భద్రత' పథకం ద్వారా రూ. 5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 49.27 కోట్లు విడుదల చేసిందని, మొత్తంగా చేనేత రంగానికి ఇప్పటివరకు రూ. 980 కోట్లు కేటాయించినట్లు వివరించారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3,096 మెట్రిక్ టన్నుల నూలును సరఫరా చేస్తున్నామని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను త్వరలోనే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. రైతులతో పాటు నేతన్నలకు కూడా తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తూ ఆదుకుంటోందని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు

## తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

ఢిల్లీ, వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి గెలుపు సాధిస్తామన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని స్పష్టం చేసారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారని చెప్పుకొచ్చారు.

అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.

# ఆప్కారి శాఖ తీరుపై అడ్వకేట్ బోడా వినయ్ కుమార్ తీవ్ర ఆరోపణలు

- బెల్ట్ షాపులపై కానరాని తనిఖీలు - మద్యం సిండికేట్‌పై మౌనమేల?
- మామూళ్ల మత్తే కారణమా అని ప్రశ్నించిన అడ్వకేట్ బోడా వినయ్ కుమార్

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్

కారేపల్లి మండలంలో ఆప్కారి శాఖ అధికారుల పనితీరుపై అడ్వకేట్ బోడా వినయ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకు విరుద్ధంగా ప్రతి మద్యం బాటిల్‌పై రూ.15 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆయన అన్నారు. మండలంలో కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం విక్రయాలను నియంత్రిస్తున్నారని, అయినప్పటికీ ఆప్కారి శాఖ అధికారులు మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోందని బోడా వినయ్ కుమార్ పేర్కొన్నారు. కొంతమంది ఆప్కారి శాఖ అధికారులకు మద్యం సిండికేట్ నిర్వాహకుల నుంచి ప్రతినెలా మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయని, అందుకే బెల్ట్ షాపులు, అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఎంఆర్పీకి మించి ధరలు వసూలు చేస్తున్న వారిపై, అలాగే అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ బోడా వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే, ఈ ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన కోరారు.



# బాధిత కుటుంబానికి ఎంపీ ఆర్థిక సహాయం..

- కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు ఎల్ఓసీ అందజేత...

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్

సింగరేణి మండలం, పోలంపల్లి గ్రామానికి చెందిన సూరపాక కృష్ణ ఇటీవల ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చేతికి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయించాల్సి రావడం, కుటుంబ ఆర్థిక పరిస్థితి నిరుపేదది కావడంతో ఆందోళనలో ఉన్న బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు పరామర్శించారు. విషయాన్ని తెలుసుకున్న మల్లెల నాగేశ్వరరావు వెంటనే స్పందించి, ఆపద్బాంధవుడిలా నిలిచారు. సమస్య తీవ్రతను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు సాయం చేయాలని కోరారు. మల్లెల నాగేశ్వరరావు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, నిమ్స్ (ఎన్ఐఎంఎస్) ఆసుపత్రి డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి రూ. 75,000 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీ ప్రతిని కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వైద్య సాయం అందేలా కృషి చేసిన నాయకులు మల్లెల నాగేశ్వరరావుకు, తక్షణమే స్పందించి సాయం అందించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# గ్రామీణ పేదల ఉపాధికి గండి

- జైల్‌భరోను విజయవంతం చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు పిలుపు

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు దూరమవుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఈ నెల 10న కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగి, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కారేపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి, రైతాంగానికి నష్టం కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. కార్మికులకు రక్షణ కల్పిస్తున్న చట్టాలను నాలుగు కార్మిక కోడ్‌లుగా మార్చి వారి హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్‌భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, పేదల ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచార



కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేసగాని ఉపేందర్, మండల కార్యదర్శి ఎనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, నాగమణి, కమల, రాధ, హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)

ఈ నెల 15వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం మినీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్దం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు,జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్




సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు.గ్రౌండ్ లో పారిశుధ్య పనులను నిర్వహించాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. పకడ్బందీగా పార్కింగ్, బారికేడ్లు, బందోబస్తు, స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ
- ఎమ్మెల్యే, గన్‌మెన్‌లకు ఎలాంటి గాయాలు లేవు, ఆందోళన అవసరం లేదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం, ఆగస్టు 07(జనసంఘర్షణ) :

హైదరాబాద్‌కు వెళ్తున్న సమయంలో రాత్రి పతంగి టోల్‌గేట్ సమీపంలో ఆగి ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రయాణిస్తున్న కారును ఓ లారీ ఢీకొట్టిన ఘటనలో ఎమ్మెల్యేకు ఎలాంటి గాయాలు కాలేదని, కారుకు మాత్రమే స్వల్ప నష్టం జరిగిందని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును మురళీకృష్ణ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదంలో ఎమ్మెల్యేతో పాటు భద్రతా సిబ్బంది. గన్‌మెన్‌లు కూడా సురక్షితంగా బయటపడ్డారని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు. ఎమ్మెల్యే ప్రస్తుతం పూర్తి క్షేమంగా ఉన్నారని, ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మురళీకృష్ణ పేర్కొన్నారు.



# చేనేత చెలిమి

జనసంఘర్షణ, ఆగష్టు 07:



మగ్గం మోగితే మమతల రాగం పలుకుతుంది,
నూలుపోగులో మన సంస్కృతి చిరునవ్వు చిందిస్తుంది.
చెమట చుక్కలతో నేసిన ప్రతి వస్త్రమూ,
భారత భూమి గుండెచప్పుడు వినిపిస్తుంది.
తంతువులన్నీ కలిసినపుడే వస్త్రమై వెలిగినట్లు,
మనుషుల హృదయాలు కలిసినపుడే దేశం వెలుగుతుంది.
చేనేత కార్మికుని కష్టం రంగులై విరబూసి,
ప్రతి ఇంటి గౌరవానికి పట్టుచీరై నిలుస్తుంది.
అతని చేతివేళ్లలో కళకు ఊపిరి ఉంటుంది,
అతని ఆశల్లో కుటుంబానికి భవిష్యత్తు ఉంటుంది.
ప్రతి మగ్గం వెనుక ఒక జీవనగాథ దాగి ఉంది,
ప్రతి నూలు వెనుక ఒక త్యాగగాథ నిలిచి ఉంది.
చేనేతను ఆదరిద్దాం... చేతివృత్తిని గౌరవిద్దాం,
మన సంస్కృతి వారసత్వాన్ని తరతరాలకు అందిద్దాం.
దేశ గౌరవాన్ని నేసే ఆ మహనీయులందరికీ
వందనాలు అర్పిస్తూ...
జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు!
చేనేత చిరకాలం చిగురించాలని,
చేనేత కార్మికుల జీవితాల్లో సిరిసంపదలు నిండాలని
మనసారా కోరుకుందాం.




కలం: బత్తుల. వెంకటేశ్వర్లు, చర్ల

# కొమరం భీమ్ విగ్రహ పనులు పరిశీలన

- ఆదివాసి తెగల సమన్వయకర్త. చుంచు రామకృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగస్టు 07(జనసంఘర్షణ):




చర్ల మండల కేంద్రానికి విచ్చేసిన 9 ఆదివాసి తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ విచ్చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఆదివాసి పోరాట వీరుడి కొమరం విగ్రహం ఏర్పాటు చేసుకోవడం ఆదివాసి యువత, ఆదివాసి ఉద్యోగులు, ప్రజానీకం వీరి పోరాట పటిమ గుర్తుపెట్టుకుని రాబోయే ఆదివాసి సమాజం కోసం నిలబడటం గొప్ప శుభపరిమాణం అని అన్నారు, అనంతరం చలో కొత్తగూడెం కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొనాలని. ఆదివాసి తుడుం మోతతో లంబాడి హటావో ఆదివాసి గొంతుకలు అనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీనియర్ నాయకులు. ఇర్ప వసంత్, ఇర్ప ప్రకాష్, కారం నరేష్, సోడి అనిల్ కుమార్, కోరం బిట్టు, కోరం సూర్యనారాయణ, ఇర్పాఅరుణ్ కుమార్, కోరం వేణు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కారేపల్లి పోలీసుల ప్రత్యేక తనిఖీలు

- హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.. మద్యం సేవించి వాహనాలు నడపొద్దు: ఎస్ఐ బి. గోపి

కారేపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో భాగంగా ఎస్ఐ బి. గోపి, బ్లూ కోర్ట్ ఓంకార్, హోంగార్డ్ మల్లేష్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని వారు హెచ్చరించారు. అలాగే మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శనివారం
08 ఆగస్టు 2026

# ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ నెలవారి తనిఖీ నిర్వహించారు. బుధవారం కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా



చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిష్టర్ లు సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ హర్ దీప్ సింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ఊర పండుగ...

- వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ - గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

కోటగిరి, ఆగస్టు 7 (జన సంఘర్షణ):

"పులోరియా... పులోరియా..." అంటూ భక్తుల జయజయధ్వానాలతో కోటగిరి మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. పోతరాజుల చిందులు, శివసత్తుల పూనకాలు, తొట్టేల ఊరేగింపులు, భక్తుల సందడితో ఊర పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవడంతో కోటగిరి జనసంద్రంగా మారింది. ఊర పండుగ సందర్భంగా గ్రామస్థులు సంప్రదాయంగా తయారు చేసే 'సరి'లిని తమ ఇళ్లు, పొలాల్లో చల్లి గ్రామ దేవతల ఆశీస్సులు కోరారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన బాజిరెడ్డి గోవర్ధన్......**

నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఊర పండుగ వేడుకల్లో పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో నిర్వహించే ఊర పండుగలు ప్రజల ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు, ప్రకృతితో మమేకమయ్యే సంస్కృతికి ప్రతీకలని అన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, గ్రామాలకు ఎలాంటి ఆపదలు, వ్యాధులు రాకుండా గ్రామ దేవతలు కాపాడాలని ప్రార్థించినట్లు తెలిపారు.

**బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక...**

ఈ సందర్భంగా కోటగిరికి చెందిన పలువురు యువ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఆయన, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, యలమంచిలి శ్రీనివాస్, మోరిల్ శ్రీనివాస్, కోటగిరి మండల నాయకుడు తెల్ల రవికుమార్, పోతంగల్ మండల నాయకుడు సూధం నవీన్ కుమార్, చందూర్ సర్పంచ్ మాధవరెడ్డి, కప్ప రాజయ్య, కర్నె గజేందర్, కప్ప సంతోష్, శంకర్ గౌడ్, బొట్టే గజేందర్, నజీర్, గంగాప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఆలస్యంగా హాజరైన తహశీల్దార్లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు

- సమయపాలనలో నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా....

నిజామాబాద్/, ఆగస్టు 7:/(జన సంఘర్షణ



జిల్లా పరిపాలనలో సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఉందని మరోసారి స్పష్టం చేస్తూ, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆలస్యంగా సమావేశానికి హాజరైన పలువురు తహశీల్దార్లకు కారణం చెప్పాలని నోటీసులు (షోకాజ్ నోటీసులు) జారీ చేశారు. శుక్రవారం నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి కలెక్టర్ నిర్ణీత సమయానికే సమావేశ మందిరానికి చేరుకున్నారు. అయితే, పలు మండలాలకు చెందిన తహశీల్దార్లు అప్పటికీ హాజరు కాకపోవడాన్ని గమనించిన ఆయన వారి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణయించిన సమయం ముగిసిన అనంతరం కూడా అదనంగా 15 నిమిషాల వరకు సమావేశ మందిరానికి చేరుకోని తహశీల్దార్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారికి వెంటనే కారణం చెప్పాలని నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సమీక్ష సమావేశాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన సమావేశాలకు అధికారులు సమయానికి హాజరు కావడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం, సమయపాలనలో నిర్లక్ష్యం, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. ప్రభుత్వ పరిపాలనలో జవాబుదారీతనం, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి అధికారికి అత్యంత ముఖ్యమైనవని పేర్కొంటూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా పరిపాలనలో క్రమశిక్షణను మరింత పటిష్ఠం చేయడం, సమయపాలనను కచ్చితంగా అమలు చేయించాలనే ఉద్దేశంతో కలెక్టర్ తీసుకున్న ఈ చర్యపై పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త పింఛన్ల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోండి

- పోతంగల్ ఎంపీడీవో చందర్
- అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి.....

పోతంగల్, ఆగస్టు 7 (జన సంఘర్షణ):



కొత్త సామాజిక భద్రత పింఛన్ల కోసం అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పోతంగల్ మండల ఎంపీడీవో చందర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు కలిగిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హులైన లబ్ధిదారులు తమ దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయం లేదా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీవో కార్యాలయం)లిలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జత చేయాలని ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలు పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. అర్హతలు ఉన్న వారు చివరి తేదీ కోసం వేచి చూడకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనాలను పొందాలని ఎంపీడీవో చందర్ విజ్ఞప్తి చేశారు.

# మిత్రుడి తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులు

- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా.. ఆత్మీయంగా కలిసిన మిత్రబృందం

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్




మిత్రుడు వంకుడోత్ రమేష్ తల్లి దశదిన కార్యక్రమానికి డాక్టర్ బాధావత్ రవి,లి గ్రామ సర్పంచ్ అజ్మీరా నరేష్‌తో పాటు చిన్ననాటి మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో తామంతా అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు. చిన్ననాటి నుంచి కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఒకరి కష్టసుఖాల్లో మరొకరు తోడుగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం చిన్ననాటి స్నేహితులంతా కలిసి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, అప్పటి అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. స్నేహితుల మధ్య ఉన్న ఆత్మీయత, అనుబంధం ఈ కార్యక్రమంలో మరోసారి ప్రతిబింబించింది. కార్యక్రమంలో మిత్రులు పరస్పరం కష్టసుఖాలు పంచుకుంటూ, భవిష్యత్తులోనూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# పాపన్నపేటలో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)






జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘంలో శుక్రవారం నాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు, మెదక్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోద్దుల సంతోష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా చేనేత జాతి పిత కొండా లక్ష్మణ్ బాపూజీ, మార్కండేయ మహరాజ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు కొడపాక విఠల్ ,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళం దేశి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్, డైరెక్టర్ లు పద్మశాలి సంఘం నాయకులు తదితరుల

# ఆడుకుంటూ వెళ్లిన ముగ్గురు బాలురు అదృశ్యం

- కుటుంబాల్లో ఆందోళన.
- రామాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)



కెసిఆర్ కాలనీ రామాయంపేట చెందిన మెక్కొండ అశ్విని అలియాస్ సోనీ భర్త వెంకటేష్ వయసు 30 సంవత్సరాలు కులము ఉప్పరి దరఖాస్తు ఇచ్చినది ఏమనగా వారి కుమారుడైన టువంటి ధనుష్ వయస్సు 13 సంవత్సరాలు 8వ తరగతి రామయంపేట ప్రభుత్వ పాఠశాల నందు చదువుతున్నాడు. వారి కాలనీ చెందినటువంటి, ఆరే గీత రూబీన కొడుకులు మనోజ్ 13 సంవత్సరాలు 8వ తరగతి, షేక్ సమీర్ 13 సంవత్సరాలు 9వ తరగతి వీరిద్దరి కూడా రామాయంపేట ప్రభుత్వ పాఠశాల నందు చదువుతున్నారు. వీరు గురువారం తేదీ 6బి 8బి2026 నాడు రాత్రి 9 గంటల వరకు వారి కాలనీ నందు ఆడుకున్నారు. ఆ తర్వాత వారు ముగ్గురు పిల్లలు ఎవరికి చెప్పకుండా కనిపించకుండా పోయినారు. ఇట్టి విషయమై మిక్కొండ అశ్విని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినైనది. ఇట్టి పిల్లల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే రామయంపేట ఎస్ ఐ కి, సిఐ రామయంపేట కి తెలియపరచగలరు.

# నిజామాబాద్‌లో బీర్కూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

◆ ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహణ - 40 ఏళ్ల నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్న సహాధ్యాయులు...


బీర్కూర్, ఆగస్టు 7 (జన సంఘర్షణ)



స్నేహానికి కాలం అడ్డుకాదని మరోసారి నిరూపిస్తూ, 40 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయ అనుబంధాన్ని పునరుద్ధరించుకున్నారు. నిజామాబాద్ నగరంలో బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982--83 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన సహాధ్యాయులు దశాబ్దాల తర్వాత కలుసుకోవడంతో కార్యక్రమం భావోద్వేగ క్షణాలకు వేదికగా మారింది. చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలు, గురువుల స్మృతులు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా అశోక్, స్వామి, నాగరాజు తదితరులు మాట్లాడుతూ, కాలం గడిచినా స్నేహబంధం చెదరిపోలేదని పేర్కొన్నారు. ఇలాంటి సమ్మేళనాలు పాత మిత్రులను ఒకచోట చేర్చి అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఆటపాటలు, సరదా సంభాషణలు, పాటలు, నవ్వులు, జ్ఞాపకాల పంచికతో కార్యక్రమం సందడిగా సాగింది. పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్న మిత్రులు ఈ కలయికను జీవితాంతం గుర్తుండిపోయే మధుర అనుభూతిగా అభివర్ణించారు. చివరగా, ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ పరస్పర సహకారం, స్నేహబంధం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని పూర్వ విద్యార్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు."'కాలం మారినా... స్నేహం మారదు" అనే సందేశాన్ని చాటిచెప్పిన ఈ ఆత్మీయ సమ్మేళనం, నేటి యువతకు స్నేహబంధాల విలువను గుర్తు చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలిచింది.

## డాక్టర్ మోహన్ నాయక్‌కు శ్రీ మహంకాళి దేవాలయంలో శాలువా కప్పి ఘన సన్మానం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి బోనాలు, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం తేదీ 09/08/2026 ఆదివారం నాడు ఉన్నందున ఇట్టి బోనాలు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్‌కి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రంజిత్, పుట్టి హరిబాబు, కృష్ణ, మహేష్, నాంపల్లి, రమేష్, దుర్గమ్మ బస్తి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

◆ ఆరోగ్యశ్రీ సాధనలో మందకృష్ణ మాదిగ పోరాటానికి ఘన నివాళి....

పోతంగల్, /ఆగస్టు 7/ (జన సంఘర్షణ):



పోతంగల్ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం అమలుకు మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా చేసిన నిరంతర పోరాట ఫలితమే నేడు పేద ప్రజలకు అందుతున్న ఈ గొప్ప సంక్షేమ పథకమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి, బాన్స్వాడ నియోజకవర్గ ఇన్‌చార్జి సోంపూర్ పోచిరాం మాదిగ, మండల ఇన్‌చార్జి నేరెళ్ల అశోక్ మాదిగ, హరిదాస్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధపు రాజు, బీజేపీ నాయకుడు పబ్బ శేఖర్, తిరుమలపూర్ విజయ్ మాదిగ, సంకిని ఉపసర్పంచ్ చంద్రకాంత్, పోశెట్టి, ఎర్రోళ్ల శంకర్ మాదిగ, నేరెళ్ల భూమయ్య మాదిగ, సాయి మాదిగ, పీరయ్య, జల్లపల్లితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

# ప్రజాక్షేత్రంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

◆ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.
◆ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)





ప్రజా క్షేత్రంలో ప్రభుత్వనికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, సమాజాభివృద్ధిలో మీడియా సేవలు ఎంతో విలువైనవని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు శుక్రవారం మెదక్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహ చారి ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్ లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టులు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. మెదక్ లో నూతనంగా ఏర్పడిన కమిటీ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తూ జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ప్రైవేట్ స్కూల్స్, ఆసుపత్రుల్లో ప్రత్యేక రాయితీలు, ప్రెస్ క్లబ్ భవనంలో మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ సభ్యుల వినతులను సానుకూలంగా స్వీకరించిన కలెక్టర్ ప్రతిమా సింగ్, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరఫున తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్, కోశాధికారి చెవిటి అశోక్, గౌరవ అధ్యక్షులు కామటి కృష్ణ, ఉపాధ్యక్షులు రియాజ్జుదీన్, నీలం, శ్రీహరి గౌడ్, సంయుక్త కార్యదర్శులు రాజాగౌడ్, సిద్దేశం, మల్లేశం, ఫణిరాజ్, కార్తీక్, కార్యనిర్వహక కార్యదర్శి రహమత్ అలీ, గౌరవ సలహాదారులు శ్రీధర్, ఫారుక్ హుస్సేన్, నాగరాజు, కార్యవర్గ సభ్యులు చింతల రమేష్, లక్ష్మణ్, చల్ల రాహుల్, టి.సుభాష్, మల్లికార్జున్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, జర్నలిస్టులు నర్సింలు, లక్ష్మీనారాయణ, శేఖర్, సుధాకర్, శ్రీనివాస్, రఘు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డిటిఆర్ అమర్చిన విద్యుత్ అధికారులు

◆ ఓవర్ లోడ్ సమస్యకు పరిష్కారం



కామారెడ్డి జిల్లా : ఆగస్టు 07(జన సంఘర్షణ) ప్రతినిధి

సదాశివ నగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఎస్ఎస్ 6. 15 కెవి నిత్యం ఓవర్లోడుతో విద్యుత్ సమస్య తలెత్తడంతో గ్రామ సర్పంచ్ టెక్రియాల లావణ్య రమేష్ విద్యుత్ అధికారులను కలిసి ఓవర్ లోడ్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరగా స్పందించిన ఏ ఈ గంగాధర్ నూతన సింగల్ ఫేస్ డి టి ఆర్ 25 కెవి నీ సాంక్షన్ చేయగా వెంటనే స్పందించిన లైన్మెన్ విజయ్ ఏ ఎల్ ఎం హైమద్ నూతన డి టి ఆర్ ను శుక్రవారం రోజు అమర్చినట్టు సర్పంచ్ టేక్రియాల లావణ్య రమేష్ తెలిపారు. విద్యుత్ సమస్య ఉందని తెలుపగానే స్పందించినందుకు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం వార్డు సభ్యులు టి రమేష్ గట్టు శ్రీకాంత్ గుండెల్లి గంగయ్య పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ఏ ఎల్ ఎం అహ్మద్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)



మైనార్టీలకు సంక్షేమనికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని మైనార్టీ శాఖ అధికారి ఉపేందర్ ఒక్క ప్రకటనలో తెలిపారు. జిల్లా మైనార్టీ అర్హులైన మైనార్టీ క్రిస్టియన్స్ మెదక్ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ దరఖాన్తుదారంలకం దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు కార్యాలయంలో సబ్మిట్ చేయాలని తెలియ జేశారు. మెదక్ జిల్లాలోని క్రిస్టియన్ మైనారిటీకి చెందిన అర్హులైన ఆసక్తి గల క్రిస్టియన్ దరఖాస్తుదారులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ sobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుతో పాటు అర్హత పత్రాలను జిల్లా మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మా శాఖలో సమర్పించాలని జిల్లా మైనార్టీ శాఖ అధికారి కే.ఉపేందర్ తెలిపారు. చివరి తేదీ: 11-08-2026 సాయంత్రం 5.00 గంటలలోపు నిర్ణీత గడువులోగా పత్రాలు సమర్పించని దరఖాస్తు తిరస్కరించబడుతతుందని దరఖాస్తు సమర్పించిన పక్షంలో పథకం లబ్ధి చేకూరదని తెలిపారు. దరఖాస్తులు తిరస్కరించబడుతుందని పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9908306332 సంప్రదించగలరని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్ కోరారు.


# నాణ్యతతో సమాచారం పక్కాగా సేకరించాలి

◆ రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి.
◆ జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.
◆ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)




ఫీల్డ్ ఫంక్షనరీలు క్షేత్రస్థాయిలో నాణ్యతతో సమాచారం పక్కాగా సేకరించేలా చూడాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి ఆదేశించారు. జనగణన--2027కు సంబంధించిన సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జిల్లాల వారీగా డీసీహెచ్ బీ,హానరోరియం పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు.రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్రూపొందించేందుకు విద్యా, వైద్య సదుపాయాలు, తాగునీరు,పారిశుద్ధ్యం, రవాణా,కమ్యూనికేషన్, బ్యాంకింగ్,రుణ సదుపాయాలు,విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, తయారీ చేతివృత్తులు, అలాగే గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన ప్రత్యేక అంశాలు, పరిశీలనలు వంటి తొమ్మిది ప్రధాన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని, టౌన్ డైరెక్టరీ షెడ్యూల్‌ను ఛార్జ్ ఆఫీసర్లు(మున్సిపల్ కమిషనర్) నియమించిన అధికారుల ద్వారా పట్టణ పౌర, పరిశ్రమలు, సామాజిక సదుపాయాలు, మురికివాడలకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారాన్ని జీపీఓలు/పంచాయతీ కార్యదర్శులు, ఛార్జ్ ఆఫీసర్లకు అందించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థల సమాచారాన్ని ఛార్జ్ ఆఫీసర్లు డీసీహెచ్ బీ పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించి సమాచారాన్ని ఖచ్చితంగా నాణ్యతతో నమోదు చేయాలని సూచించారు. అలాగే విలేజ్ డైరెక్టరీ సమాచారాన్ని 31.12.2025ను ప్రామాణిక తేదీగా తీసుకుని, రెవెన్యూ గ్రామాల వారీగా మొబైల్ అప్లికేషన్ ద్వారా లో సేకరించాలని ఆదేశించారు. ఈ సమాచార సేకరణ ప్రక్రియ 10.08.2026 నుండి 08.09.2026 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, మెదక్ జిల్లా ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శనివారం
08 ఆగస్టు 2026

# కుచారంలో సీసీ కెమెరాల నిఘా

- 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలు ప్రారంభం.
- నేరాల నియంత్రణ, వాహనాల కదలికలపై నిరంతర నిఘా.
- ఐటీసీ సహకారంతో భద్రతా వ్యవస్థ బలోపేతం.
- ప్రజలు డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)

సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా ఐటీసీ కంపెనీ సహకారంతో కుచారం గ్రామం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. కుచారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు. గ్రామానికి వచ్చే వాహనాల రాకపోకలపై నిరంతరం నిఘా ఉంచేందుకు కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యలు చేపట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల్లో భద్రతా భావాన్నిపెంపొందించడంలోనూ ఇవి కీలకంగా పనిచేస్తాయన్నారు. ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే అవకాశం ఉంటుందని, అనుమానాస్పద లేదా నేరాలకు సంబంధం ఉన్న వాహనాలను గుర్తించడంలో ఈ సాంకేతికత పోలీసులకు ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ,పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులను తెరవవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని,మరిన్ని ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు, సంస్థలు ముందుకు రావాలని ఎస్పీ కోరారు. కుచారం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఐటీసీ కంపెనీ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్,సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఐటీసీ మేనేజర్ ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు.
- పోలీస్, ఎన్‌హెచ్ఏఐ సమన్వయంతో చర్యలు చేపట్టాలి.

ఆగస్టు 7 (జన సంఘర్షణ)

ఎన్. హెచ్ బి44 పై బంగారమ్మ టెంపుల్, కుచారం బ్లాక్‌స్పాట్‌లను పరిశీలించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధానంగా ఎన్ హెచ్ 44 నుంచి గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌లు ఉన్న ప్రాంతాలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బంగారమ్మ టెంపుల్, కుచారం గ్రామం వద్ద ఉన్న బ్లాక్‌స్పాట్‌లను పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రాంతాలు అధికంగా ఉండటంతో భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయని, ముఖ్యంగా వాహనాలు యూటర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఏ ఐరీజినల్ మేనేజర్ రంగారావుతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ చర్చించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా డివైడర్ ఓపెనింగ్‌లు, గ్రామాల అనుసంధాన రహదారుల వద్ద వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్‌తో పాటు ఎన్ హెచ్ ఏ ఐఅధికారులు ఉన్నారు.




# ఎత్తొండ గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

- అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలి - సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్

ఎత్తొండ, ఆగస్టు 7 (జన సంఘర్షణ):

బోనాల పండుగ సందర్భంగా ఎత్తొండ గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఆమె గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దివ్య కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎల్లప్పుడూ శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. బోనాల పండుగ మన ఆధ్యాత్మిక విశ్వాసానికి, తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, గ్రామ ప్రజలందరూ సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు. చివరగా ఎత్తొండ గ్రామ ప్రజలందరికీ మరోసారి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ ఆకాంక్షించారు.



# మెదక్ పట్టణములో యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)

మెదక్ పట్టణములోని ధ్యాన్ చంద్ చౌరస్తా వద్ద ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ వెన్నెల శుక్రవారం నాడు ధ్యాన్ చంద్ చౌరస్తా గద్దర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గద్దర్ ఆలోచనలను పీడిత దళిత అణగారిన కులాలకు గద్దర్ మాట పాట ఒక దిక్సూచి అన్నారు తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను అత్యాచారాలను నిలువరించడానికి నాటి తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు గద్దర్ పాట తెలంగాణ ప్రాంత ప్రజలను ప్రభావితం చేసిందని చెప్పారు. రాబోయే తరం కూడా గద్దర్ ఆలోచనలను ముందుగా తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని హితువు పలికారు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ సాంస్కృతిక కళా రంగానికి విశిష్ట సేవలను అందించటం పాటు గాను ప్రతి పల్లెలో గద్దర్ పాట ప్రజానీకాన్ని ప్రభావితం చేసిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహ ప్రతిష్టను ఆ తర్వాత పల్లెలలో జిల్లాలో గద్దర్ పేరిట సాంస్కృతిక కళా రంగానికి పెద్దపీట వేయాలని కోరారు. సాంస్కృతికల తోటి మంత్రులను సీఎం త్వరలోనే కలిసి గద్దర్ పేరుకు ఇవ్వాల్సిన అవార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి సురేష్ పెంటయ్య మాదిగ బొందుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా మండల అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత


కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నవీన్ ఆగస్టు 7. ( జన సంఘర్షణ )




హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా సేవాదళ్ నూతన పదాధికారులకు నియామక పత్రాలను ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గడ్డమీది మహేష్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మెహర్ బాబా గౌడ్, కామారెడ్డి టౌన్ అధ్యక్షులుగా కోమ్మరాజుల సుదర్శన్, కామారెడ్డి మండల అధ్యక్షులుగా ప్రణీత్ కుమార్, రాజంపేట మండల అధ్యక్షులుగా వేణుగోపాల చారి, పాల్వంచ మండల అధ్యక్షులుగా హరీష్, మాచారెడ్డి మండల అధ్యక్షులుగా మలోత్ మహేష్, దోమకొండ మండల అధ్యక్షులుగా దోర్నాల ప్రవీణ్ కుమార్, బీబీపేట్ మండల అధ్యక్షులుగా కలకుంట్ల రాజు, బిక్నూర్ మండల అధ్యక్షులుగా గిజువెల్లి మాధవ రెడ్డిలకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, సేవాదళ్ సంస్థను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి మండలంలో సేవాదళ్ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్‌తో పాటు జిల్లా, మండల నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)



శంకరంపేట్ (ఆర్ )మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొంగరి సత్యం, సంజీవులు తండ్రి కొంగరి. పెద్ద నరసయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, నరేష్, రాజు, దుర్గయ్య, శ్రీనివాస్, భిక్షపతి, అనిల్, మహేష్, సతీష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడు పట్టివేత

- సొత్తు స్వాదీనం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7(జన సంఘర్షణ)




మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని మెదక్ మండలం పాతుర్ గ్రామంలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకుని దొంగలించిన సొత్తుని స్వాదీన పర్చుకోవడం జరిగిందని ఈ రోజు ఉదయం మంబోజిపల్లి లో వాహనాల తనఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతుంటే వ్యక్తిని పట్టుకుని తనఖీ చెయ్యగా నగదు బంగారం దొరికిందని వ్యక్తిని విచారించగ పాతుర్ గ్రామంలో ఫరీదపూర్ గ్రామంలో దొంగ తనం చేసినట్లు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. అతని పేరు పత్రి మధు తండ్రి కిష్టయ్య వయస్సు 33 కులం ఎస్సీ మాల, వృత్తి కూలి అడ్రసు సీత నగర్ పాపన్నపేట మండలం గతంలో కూడా అనేక దొంగతనం కేసుల్లో జైలు కి పోయి రావడం జరిగిందనిన్నారు. అతని వద్ద నుండి దొంగలించిన సొత్తుని స్వాదీన పర్చుకుని మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి సూచన మేర కి మెదక్ రూరల్ ఎస్ఐ రాజు నిందితుడిని రేమండ్ కు తరలించారు.

# జన సంఘర్షణ దినపత్రిక ఎఫెక్ట్ కదిలిన అధికారులు

- బీఆర్ఎస్ ఆందోళనలతో కదిలిన అధికార యంత్రాంగం...
- దామర చెరువు తూము షట్టర్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం

కోటగిరి/, ఆగస్టు 7/జన సంఘర్షణ)
కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువు తూము షట్టర్ సమస్యను ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు పరిష్కరించారు. చాలా రోజులుగా షట్టర్ కురుకుపోయి ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బుధవారం బీఆర్ఎస్ నాయకులు చెరువు వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టి, నిరసన కార్యక్రమం నిర్వహించి సమస్యను ప్రజల ముందుకు తీసుకురావడంతో అధికార యంత్రాంగం వెంటనే కదిలింది. ఆందోళనల ప్రభావంతో గురువారం ఇరిగేషన్ డీఈ మహమ్మద్ రఫీ, ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది దామర చెరువు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. జేసీబీ యంత్రాల సహాయంతో దాదాపు నాలుగు గంటల పాటు శ్రమించి కురుకుపోయిన తూము షట్టర్‌ను విజయవంతంగా పైకి



లేపి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్య ప్రజా ఆందోళన తర్వాతే పరిష్కారం కావడంపై రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజలు, రైతులు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించని అధికారులు, నిరసన కార్యక్రమం జరిగిన మరుసటి రోజే పనులు పూర్తి చేయడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది అని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. అయితే సమస్య పరిష్కారమవడంతో ఆయకట్టు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజా సమస్యపై అధికారులను కదిలించిన



బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలు ఆందోళనలు, నిరసనల వరకు వెళ్లకముందే అధికారులు స్పందించి పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. ప్రజల అవసరాలపై ముందస్తు చర్యలు తీసుకోవడం అధికార యంత్రాంగం బాధ్యత అనే విషయాన్ని దామర చెరువు ఘటన మరోసారి గుర్తు చేసింది.

# తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7(జన సంఘర్షణ)
ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం సూచిస్తున్నందున రైతులు తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాల వారీగా పరిశీలించగా 3 జిల్లాలలో అధిక వర్షపాతం, 21 జిల్లాలలో సాధారణ వర్షపాతం, 9 జిల్లాలలో లోటు వర్షపాతం నమోదయిందని, మండలాల వారీగా 126 మండలాలలో అధిక వర్షపాతం, 282 మండలాలలో సాధారణ వర్షపాతం, 205 మండలాలలో లోటు, 8 మండలాలలో భారీ లోటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సాగు అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో వానాకాలం 2026 లో సాధారణ సాగు విస్తీర్ణం 1 కోటి 32 లక్షల 38 వేల 714 ఎకరాల కాగా తుది సాగు విస్తీర్ణం 1 కోటి ఎనిమిది లక్షల 22 వేల 389 ఎకరాలుగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 99.81 లక్షల ఎకరాలలో పంటల సాగు జరిగిందని, పత్తి సుమారు 47.25 లక్షల ఎకరాలు, పప్పు ధాన్యాలు సుమారు 6.14 లక్షల ఎకరాలు, నూనె గింజలు సుమారు 3.76 లక్షల ఎకరాలు, చెరుకు సుమారు 38 వేల 149 ఎకరాలు, కూరగాయలు సుమారు 43 వేల 802 ఎకరాలలో సాగు జరుగుతుందని తెలిపారు. జూలై నెలలో నిర్వహించిన విత్తన మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, 3 వేల 116 మంది రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు కొనుగోలు చేశారని తెలిపారు. వానాకాలం సాగు అవసరాల కోసం గోదావరి, కృష్ణా బేసిన్లలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విడుదలకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.

**వన మహోత్సవం.**

2026 వన మహోత్సవం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటి వరకు 6.28 కోట్ల మొక్కలు నాటడం/ పంపిణీ చేయడం ద్వారా 39 శాతం ప్రగతి సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీల్లో 16.29 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 176.959 కిలోమీటర్ల మేర రహదారుల వెంట, కాలువ కట్టలు, చెరువుగట్లు, వ్యవసాయ భూముల కట్టల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ ప్లాంటేషన్ లో సామాజిక, వ్యవసాయ, చెరువు శిఖం, ప్రభుత్వ







భూములు, స్మృతి వనాలు, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక లలో, సంస్థాగత ప్లాంటేషన్ లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, కళాశాలలు, పాఠశాలలు, హౌసింగ్ కాలనీలు, ఆసుపత్రులు, ఇతర సంస్థలలో, ఇంటి ఆవరణలలో, పారిశ్రామిక ప్రాంతాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు మొక్కలు నాటేందుకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, నాటిన ప్రతి మొక్కను తప్పనిసరిగా ౧+ఖీవీ×ూ పోర్టల్‌లో జియో ట్యాగింగ్ చేసి, వాటి మనుగడ శాతాన్ని నిరంతరం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

**సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు.**

స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పథకం పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాలలో 13 వేల 46 క్షేత్ర చెరువుల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా ఈ నెల 15 నాటికి అన్ని పనులను ప్రారంభించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఒకే చెరువు --ఆరు రకాల జీవనోపాధులు"అనే భావనతో నీటిపారుదల, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, పశు గ్రాస అభివృద్ధి, సేంద్రీయ ఎరువుల తయారీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళా రైతుల ఆదాయాన్ని పెంచేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని సూచించారు.

**స్మార్ట్ రేషన్ కార్డుల అమలు.**

పౌర సరఫరాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రతాయుతంగా మార్చేందుకు ప్రభుత్వం తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెడుతుందని తెలిపారు. డిజిటల్ సంతకం, హోలోగ్రామ్, వాటర్‌మార్క్, ఎన్‌క్రిప్టెడ్ క్యు.ఆర్. కోడ్, యు.వి. లోగో తదితర అత్యాధునిక భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. మొత్తం 1 కోటి 6 లక్షల 20 వేల 92 రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 42 లక్షల 57 వేల 109 మంది లబ్ధిదారులకు ప్రతినెల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 16 లక్షల 32 వేల 810 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షపాతం,భూగర్భ జలాలు, పంటల సాగు, విత్తనాల లభ్యత, సాగునీటి పరిస్థితులను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి మనుగడను పర్యవేక్షించాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పనులను వేగవంతం చేసి, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జిల్లా అటవీ అధికారి జోజి, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్ , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , డిఎం సివిల్ సప్లై నిత్యానంద్ ఇతర జిల్లా అధికారులతో, కలిసి కలెక్టర్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంటల మార్పు, ప్రత్యామ్నాయ పంటల సాగు, లోటు వర్షపాతంపై రైతులకు వివరించాలని, శాఖల వారిగా కేటాయించిన వనమహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంట కుంటల నిర్మాణం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు...

- దివ్యాంగుల రూ.6,000 పింఛనుపై ఇంకా స్పష్టత లేదు

హైదరాబాద్,/ ఆగస్టు 7/: (జన సంఘర్షణ)




తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో దివ్యాంగుల పింఛనుపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం దివ్యాంగులకు నెలకు రూ.4,016 పింఛన్ అందుతోంది. ఎన్నికల హామీ మేరకు ఈ మొత్తాన్ని రూ.6,000కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఆ పెంపు అమలుకు సంబంధించిన అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) వెలువడలేదు. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం దివ్యాంగుల పింఛన్ రూ.4,016గానే కొనసాగుతోంది. దీంతో ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయనున్న కొత్త పింఛన్లతో పాటు దివ్యాంగుల పింఛన్ కూడా రూ.6,000కు పెరుగుతుందా? లేక ప్రస్తుతం అమలులో ఉన్న రూ.4,016నే కొనసాగుతుందా? అనే అంశంపై లబ్ధిదారుల్లో ఆసక్తి నెలకొంది. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6,000కు పెంచే అంశంపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# మిత్ర హిల్స్ కాలనీలో సొసైటీ ఎన్నికలలో సుధాకరరెడ్డి, 21 మంది సభ్యుల ఏకగ్రీవం

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఆగస్టు 07, (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్లోని మిత్ర హిల్స్ కాలనీలో జరిగిన సొసైటీ ఎన్నికలలో సుధాకరరెడ్డి మరియు అతని పానెల్ లో ఉన్న 21 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారాని ఆగష్టు 4 వ తేదీ ఎన్నికల అధికారి వెంకటరెడ్డి ధ్రువీకరించారు. గెలిచిన నూతన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి గెలుపు ధ్రువీకరణ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. అధ్యక్షులుగ సుధాకరరెడ్డి, ఉపాధ్యక్షులుగ ప్రశాంత్, హరీష్, ప్రధాన కార్యదర్శిగ కే.రమేష్, కల్చరల్ సెక్రెటరీగ కే.బి. చౌదరి, జాయింట్ సెక్రెటరీ గ ఎస్.వి.రమేష్ , సుమన్ , కోశాధికారిగా శ్రీనివాస్, జాయింట్ ట్రెజరర్ గ పీ.టి.కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారి ధ్రువీకరించడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులకు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు అన్నివేళలా అందుబాటులో వుంటామని కాలనీవాసులకు తెలియ జేయడం జరిగింది.

# తెలంగాణకు చెందిన ఫిజియోథెరపిస్ట్ పి.ఐశ్వర్యరాణి జర్మనీలో నెలకు రూ. 3.5 లక్షల ప్రారంభ వేతనంతో ఉద్యోగం సాధించారు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జన సంఘర్షణ)
తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) అందించిన ఉచిత శిక్షణ ద్వారా ఆమె జర్మన్ భాషలో 'బీ2' (దీ2) స్థాయి వరకు ప్రావీణ్యం పొంది ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. మంత్రి డాక్టర్ జీ.వివేక్ వెంకటస్వామి ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు.విదేశీ భాషలపై పట్టు సాధిస్తే అంతర్జాతీయంగా ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.తెలంగాణ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టామ్‌కామ్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐశ్వర్యరాణి విజయం రాష్ట్ర యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# తాడ్వాయిలో కల్తీ కల్లు విక్రయం.. ఇద్దరి అరెస్ట్

తాడ్వాయి,/ ఆగస్టు 7: /(జన సంఘర్షణ)




తాడ్వాయి మండలం కరడ్‌పల్లి గ్రామంలో ఆల్ప్రాజోలామ్ మత్తు పదార్థం కలిపిన కల్లు విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, తనిఖీల్లో 60 కల్లు సీసాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కల్లు సేవించిన ఇద్దరికి నిర్వహించిన డ్రగ్ పరీక్షల్లో బెంజోడయాజెపైన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**కల్లు డిపోల నిర్వాహకులకు అధికారుల హెచ్చరిక....**

అనుమతి పొందిన కల్లు డిపోలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలు, రసాయనాలు లేదా ఇతర హానికర పదార్థాలు కలిపి కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన డిపోల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా కల్లు విక్రయం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్ లేదా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# బోధన్‌లో రేపు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోధన్, /ఆగస్టు 7/(జన సంఘర్షణ):




బోధన్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ...(మెయింటెనెన్స్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం పట్టణంలోని 33/11 కేవీ పరిధిలోని అన్ని కాలనీల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఏఈ నాయిని కృష్ణ తెలిపారు. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మెయింటెనెన్స్ పనులకు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మొగుడంపల్లిలో భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి - మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్

మొగుడంపల్లి, /ఆగస్టు 7:/( జన సంఘర్షణ)



మొగుడంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి ఇంటిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్న ఆయన, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పవన్ రాథోడ్, హుగ్గేల్లి రాములు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు నరేశ్ గౌడ్, మొగుడంపల్లి మాజీ మండల అధ్యక్షుడు మాక్సూద్ అహ్మద్, సర్పంచులు రాజు, ప్రేమ్ రాథోడ్, సుభాష్ జాదవ్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఖాజా, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్ సందడి చేయగా, మొగుడంపల్లి భక్తి పారవశ్యంతో కళకళలాడింది.

# ఆగస్టు 6 నుంచి కేంద్ర ప్రభుత్వ కొత్త ఎరువుల బుకింగ్ యాప్ అందుబాటులో

- యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్, సూపర్ ఫాస్ఫేట్ తదితర ఎరువుల బుకింగ్‌కు "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్స్ సేల్ (ఎఫ్‌ఎఫ్‌ఎస్)" యాప్ ప్రారంభం

రుద్రూర్ /ఆగస్టు 7/(జన సంఘర్షణ)

ఆగస్టు 6నుంచి కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్స్ సేల్ (ఎఫ్‌ఎఫ్‌ఎస్)" పేరుతో కొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్, సూపర్ ఫాస్ఫేట్‌తో పాటు అన్ని రకాల ఎరువులను సులభంగా బుక్ చేసుకునే అవకాశం కల్పించింది.

**ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ వినియోగ విధానం...**

**దశ – 1 : రైతు నమోదు**

ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఎఫ్‌ఎఫ్‌ఎస్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్స్ సేల్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌ను తెరిచి "గెట్ స్టార్టెడ్" పై క్లిక్ చేయాలి. రాష్ట్రాన్ని ఎంపిక చేయాలి. ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ నంబర్ నమోదు చేయాలి. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీతో ధృవీకరణ పూర్తి చేయాలి. ఫార్మర్ ఐడీ ఉంటే భూమి వివరాలు ఆటోమేటిక్‌గా కనిపిస్తాయి. భూమి వివరాలు కనిపించకపోతే "సింక్ ల్యాండ్స్ విత్ ఫార్మర్ రిజిస్ట్రీ" లేదా "యాడ్/క్లెయిమ్ ల్యాండ్" ఎంపిక ద్వారా వివరాలు నమోదు చేసి సమర్పించాలి.

**దశ – 2 : పంట ఎంపిక**

"సెలెక్ట్ క్రాప్ ఇంటెంట్" పై క్లిక్ చేయాలి. సాగు చేయనున్న పంటను ఎంపిక చేయాలి. ఆ పంట సాగు చేస్తున్న భూమిని ఎంపిక చేయాలి.

**దశ – 3 : ఎరువుల ఎంపిక**

"అప్లై ఫర్ ఫెర్టిలైజర్" పై క్లిక్ చేయాలి. ఎంపిక చేసిన పంట, సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన ఎరువులను ఎంపిక చేసి బుకింగ్ పూర్తి చేయాలి.

రైతులకు సూచన: ఎరువుల బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతులు తమ ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్




సక్రియంగా ఉండేలా చూసుకొని యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# విద్యార్థుల సమస్యకు తక్షణ పరిష్కారం..

- బీర్కూర్ పరిసర గ్రామాలకు ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు
- విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ,/ ఆగస్టు 7:/(జన సంఘర్షణ)





విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మరోసారి తన వెంటనే స్పందించే తీరు చాటుకున్నారు. ఈరోజు తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వెళ్తున్న సందర్భంగా, మార్గమధ్యంలోని కిష్టాపూర్ గ్రామ బస్టాండ్ వద్ద సుమారు 20 మంది విద్యార్థులు బస్సు కోసం వేచి ఉండడం ఆయన గమనించారు. వెంటనే వాహనాన్ని ఆపి విద్యార్థులతో మాట్లాడగా, బస్సులు సమయానికి రాకపోవడంతో ముందుగా బాన్సువాడకు వెళ్లి అక్కడి నుంచి మరో బస్సులో నా=చీఖ డిగ్రీ కళాశాలకు చేరుకోవాల్సి వస్తోందని, దీంతో ప్రతిరోజూ ఆలస్యమవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వివరించారు. విద్యార్థుల సమస్యను తీవ్రంగా పరిగణించిన పోచారం శ్రీనివాసరెడ్డి వెంటనే బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్తో ఫోన్‌లో మాట్లాడి, బాన్సువాడ – బీర్కూర్ – కిష్టాపూర్ – తిమ్మాపూర్ – బొమ్మందేవ్‌పల్లి చౌరస్తా – నా=చీఖ డిగ్రీ కళాశాల మార్గంలో ఉదయం ప్రత్యేక బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ముఖ్యంగా విద్యార్థినులు సమయానికి కళాశాలలకు చేరుకోవడం, వారి భద్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం ప్రత్యేక బస్సు సర్వీసులు తప్పనిసరిగా నడపాలని సూచించారు. తమ సమస్యను స్వయంగా తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి గారికి విద్యార్థులు, ముఖ్యంగా విద్యార్థినులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, గ్రామీణ విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వర్ని కల్లు డిపోల్లో మైనర్లకు కల్లు విక్రయాలపై ఆరోపణలు

- హెచ్చరిక బోర్డులు ఉన్నా అమలుపై సందేహాలు - ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికుల డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి / వర్ని / ఆగస్టు 7(జన సంఘర్షణ):

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహిస్తున్న కొన్ని కల్లు డిపోల్లో ప్రభుత్వ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా 21 సంవత్సరాల లోపు వారికి కల్లు విక్రయించరాదనే ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల అవి పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.


**డిపోల వద్ద "మైనర్లకు కల్లు విక్రయించరాదు**

విక్రయించరాదు", "చిన్నపిల్లలను కల్లు ప్రాంగణానికి దూరంగా ఉంచండి" వంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, అవి కేవలం ప్రదర్శనకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపార లాభాల కోసం కొందరు మైనర్లకూ కల్లు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత డిపో నిర్వాహకుల స్పందన అందుబాటులోకి రాలేదు. అదేవిధంగా, డిపోల వద్ద నిబంధనల అమలుపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడుతున్నారా లేదా అనే అంశంపై కూడా ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వయస్సు నిర్ధారణను తప్పనిసరి చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మైనర్లకు....మత్తు పానీయాల విక్రయం వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అందువల్ల ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రజల విజ్ఞప్తి:... కల్లు డిపోల్లో ఏర్పాటు చేసిన హెచ్చరిక....బోర్డులు....కేవలం అలంకారంగా కాకుండా, వాటి ఉద్దేశానికి అనుగుణంగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ కల్లు విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గమనిక: ఈ కథనంలో పేర్కొన్న అంశాలు స్థానికులు వ్యక్తం చేసిన ఆరోపణలు మరియు డిమాండ్ల ఆధారంగా రూపొందించబడ్డాయి. సంబంధిత అధికారుల అధికారిక స్పందన లేదా తనిఖీల వివరాలు అందుబాటులోకి వచ్చినట్లయితే వాటిని కూడా ప్రచురించాల్సి ఉంటుంది.






Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co